www.teacherNews.in



# సంగ్రహణాత్మక మదింపు - 3 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు

### పార్టు - ఎ & బి

తరగతి : 8 ] ( మార్కులు : 80) [ సమయం : 2-45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1) విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2) విద్యార్థి పార్టు-ఎ కి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధాన పత్రంలో రాయాలి.
3) పార్టు-బి కి సంబంధించిన జవాబులు అదే సమాధాన పత్రంలోనే రాసి, పార్టు - ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.
4) పార్టు - బి కి సంబంధించిన జవాబులు, పార్టు - ఎ సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

మార్కులు : 60) పార్టు - ఎ (సమయం : 2.00 గం॥

I. అవగాహన - ప్రతిస్పందన. (24 మార్కులు)

కింది పద్యాలలో ఒకదానిని పూరించి, భావాన్ని రాయండి. 1 × 8 = 8

1. ఈ గంగానది ..............................................................

..............................................................

..............................................................

..............................స్వామిత్వముం బూనెడిన్

(లేదా)

భూషలు గావు మర్త్యులకు ..............................................

..............................................................

..............................................................

..............................భూషణముల్ నశియించు నన్నియున్

[ Turn Over

www.teacherNews.in



**ఈ క్రింది పరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4**

కాలాలు మారినా ఏళ్లు గడిచినా భారతదేశంలో ఇప్పటికీ కుటుంబవ్యవస్థ నిలిచి ఉంది. విశ్వసనీయత, సమగ్రత, ఏకత అనే మూడు మూలస్తంభాల మీద మన కుటుంబవ్యవస్థ ఆధారపడి ఉంది. " అందరి సుఖంలో నా సుఖం ఉంది. వారికోసమే నాజీవితం" అనే త్యాగభావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదిక. కుటుంబ వ్యవస్థ బాగుంటే సమాజమూ బాగుంటుంది.

ప్రశ్నలు :

2. ఎటువంటి త్యాగభావన భారతీయ కుటుంబానికి ప్రాతిపదికగా ఉంది?
3. భారతీయ కుటుంబ వ్యవస్థకు ఆధార స్తంభాలు ఏవి?
4. కుటుంబ వ్యవస్థలోని గొప్పదనమేమిటి?
5. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**కింది అపరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4 × 1 = 4**

ప్రతి జీవికి ఆహారం అవసరం. అందుకే "అన్నం పరబ్రహ్మ స్వరూపం" అన్నారు. అన్నం దొరకని వారికి ఆకలి బాధ ఎలా ఉంటుందో తెలుస్తుంది. అప్పుడు అన్నం విలువ ఏమిటో తెలుస్తుంది. చాలా మంది అన్నాన్ని వృథాగా పడేస్తుంటారు. అలా పడేసే ముందు వారు అన్నం దొరకక అల్లాడిపోయే పేదవారి గురించి ఆలోచిస్తే ఎంతో బాగుంటుంది.

ప్రశ్నలు :

6. పూర్వులు అన్నాన్ని దేని స్వరూపంగా భావించారు?
7. అన్నం విలువ ఎప్పుడు తెలుస్తుంది?
8. అన్నం వృథాగా పడేసే ముందు ఎవరి గురించి ఆలోచించాలి?
9. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**కింది పరిచిత గేయం చదవండి, ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.**

**4 × 1 = 4**

ఎవరికి వారే గీపెడితే ఆశించిన గమ్యం దొరకదోయ్,
సమైక్య సంఘర్షణలో ఉన్నది సంఘం చేసిన సంతకం,
ఆలయాలలో కొలిచే ప్రతిమలు ఆత్మ సంతృప్తికే 'సినారే'
దయకురిసే మనుషుల్లో ఉన్నది దైవం చేసిన సంతకం

**[Contd on 3rd page ...**

KR/D

www.teacherNews.in



ప్రశ్నలు :

10. 'సమైక్యతతోనే సంఘం వర్ధిల్లుతుంది' అనే భావం ఏ పాదంలో ఉంది?

11. 'దయకురిసే మనుషుల్లో ఉన్నది దైవం చేసిన సంతకం' అనే మాట ద్వారా కవి మనుషులకు ఏమి సందేశం ఇస్తున్నాడు?

12. 'ప్రతిమలు' అనే మాటకు అర్థం ఏమిటి?

13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**కింది అపరిచిత గేయం చదవండి. ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.** **4 × 1 = 4**

అడవిలేక అవని లేదు – చెట్టులేక చెలిమి లేదు
మొక్క మానై ఎదగకుంటే – జీవకోటికి బతుకు లేదు
చెట్టు చేమను రక్షించుకుంటూ – బతుకుదీపం కాపాడుకుంటూ
తోడుగుందామా అడవికి ఊపిరౌదామా – తోడుగుందామా అడవికి ఊతమౌదామా

**ప్రశ్నలు :-**

14. అవని అంటే అర్థం ఏమిటి?

15. జీవకోటి బతకాలంటే ఏమేమి కావాలి?

16. చెట్లను రక్షించడంవల్ల ప్రయోజనాలు ఏవి?

17. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత. (36 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **2 × 2 = 4**

18. ద్విపదకు జీవంపోసిన గౌరన 15వ శతాబ్దికి చెందినవాడు. ఆయన కవిత్వం నిండా అచ్చతెలుగు పలుకుబళ్ళు జాలువారుతుంటాయి. హరిశ్చంద్రుడు అనే పాఠం రాసిన ఆయన గురించి రాయండి.

19. కర్నూలు జిల్లాలో ఓ మారుమూల పల్లెటూళ్లో జీవితం గడిపిన శంకర్ కాశీ చూద్దామని వెళ్ళాడు. కానీ అక్కడ భాష రాక ఇబ్బంది పడ్డాడు. ఏదైనా ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు అక్కడి భాష నేర్చుకోవాలా? ఎందుకు?

[Turn Over

www.teacherNews.in


కింది వానిలో ప్రతి విభాగంలో కనీసం ఒక ప్రశ్నకు **10 లేదా 12 వాక్యాల్లో సమాధానం** రాయండి. **4 × 8 = 32**

20. గరుత్మంతుడి లాంటి గొప్ప కొడుకులు ఉన్న తల్లిదండ్రుల పరిస్థితి ఎలా ఉంటుందో రాయండి?

(లేదా)

విత్తు నాటింది మొదలు పంట చేతికందే వరకు రైతు పడే కష్టాలు అనేకం. అటువంటి రైతుపడే కష్టాన్ని గురించి సొంత మాటల్లో రాయండి.

21. మనం కుటుంబ సభ్యులతోనో, స్నేహితులతోనో చాలా ప్రదేశాలకు వెళుతుంటాం. మీరు చూసిన / తెలుసుకొన్న పర్యాటక స్థలం గురించి రాయండి.

(లేదా)

అక్కడో నది ప్రవహిస్తోంది. దాని ఒడ్డునే లతలు అల్లుకొని ఉన్నాయి. వాటిమీద పక్షులు రకరకాల ధ్వనులు చేస్తున్నాయి. పూలు రాలి నదిలో పడి అక్కడంతా ఓ సువాసన పరిమళిస్తోంది. ఇలా.. ప్రకృతి అందాలను వివరిస్తూ వ్యాసం రాయండి.

22. హద్దులు హద్దులు పాఠంలో మీకు నచ్చిన హాస్య సన్నివేశాన్ని రాయండి.

(లేదా)

డా॥ సంజీవదేవ్ తమ రచనలు / చిత్రాల ద్వారా సమాజానికి ఏమి తెలియజేస్తున్నాడని నీవు భావిస్తున్నావు?

23. నేటికీ వరకట్న మరణాల గురించి ప్రసార మాధ్యమాల్లో ఎన్నో వార్తలు వస్తున్నాయి. ఈ దురాచారాన్ని గురించి వ్యాసం రాయండి.

(లేదా)

వేసవి సెలవులలో మీరు మీ స్నేహితుల ఇంటికి వెళ్లారు. ఆ కుటుంబం మిమ్మల్ని ఎంతో ప్రేమగా చూసుకుంది. ఇంటికి తిరిగి వచ్చాక మీ స్నేహితులకు కృతజ్ఞతలు తెలుపుతూ 'లేఖ' రాయండి.

www.teacherNews.in

# 13 A

# సంగ్రహణాత్మక మదింపు - 3 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు

### పార్టు - బి

తరగతి : 8 ] ( మార్కులు : 20 ) [ సమయం : 30 ని॥

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం |
|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 |
| పొందిన మార్కులు | | | | |
| గ్రేడు | | | | |

విద్యార్థి పేరు : ................................................ క్రమ సంఖ్య : .................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగు సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి.
2. విభాగం-బికి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్న పత్రంలోనే రాసి, విభాగం-ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వాలి.

III. భాషాంశాలు. (20 మార్కులు)

కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు తగిన జవాబు గుర్తించండి. 20 × 1 = 20

24. అశ్వం వేగంగా పరిగెత్తుతుంది. (అర్థం గుర్తించండి) ( )
ఎ) సింహం బి) చిరుతపులి సి) బల్లి డి) గుఱ్ఱం

25. దివాంజీకి లోభగుణం ఎక్కువ. (అర్థం గుర్తించండి) ( )
ఎ) కోపం బి) పిసినారితనం సి) అసూయ డి) దయ

26. రవి ఎన్నో గ్రంథాలు చదివాడు. వాటిలో తాటియాకు పొత్తములు కూడా ఉన్నాయి. (సమానార్థక పదాన్ని గుర్తించండి) ( )
ఎ) తల బి) మస్తకం సి) పుస్తకం డి) దేవాలయం

27. అశని ధ్వని వింటే నాకు భయంగా ఉంటుంది. ( )
(సమానార్థక పదాలు గుర్తించండి)
ఎ) పిడుగు - కులిశం బి) అల - గోల
సి) తరంగం - అల డి) సరస్సు - శిరస్సు

[Turn Over

www.teacherNews.in



28. అమ్మ కడుపు నిండా అన్నం పెట్టింది. (ప్రకృతి పదం గుర్తించండి) ( )
ఎ) ఉదరం బి) గర్భం
సి) అర్భకుడు డి) పొట్ట

29. ఘటము నిండా నీరుంది. (వికృతి పదం గుర్తించండి) ( )
ఎ) బిందె బి) కుండ సి) పడవ డి) కడవ

30. నాకు అడవిలో కంఠీరవాన్ని చూస్తే భయం. కానీ మా గోడమీదే వాలే కంఠీరవాన్ని మాత్రం ప్రేమగా నిమురుతాను. (నానార్థాలు గుర్తించండి) ( )
ఎ) పులి – కాకి బి) ఏనుగు – దున్న
సి) సింహం – పావురం డి) జిరాఫీ – కోకిల

31. నేను దక్షిణానికి తిరిగి దక్షిణ నిచ్చాను. (నానార్థాలు గుర్తించండి) ( )
ఎ) తూర్పు – పడమర బి) ఉత్తరం – దక్షిణం
సి) ఒక దిక్కు – సంభావన డి) డబ్బు – దస్కం

32. లోకులను అంధులుగా చేసేది (వ్యుత్పత్తి పదాన్ని గుర్తించండి) ( )
ఎ) వికారం బి) అహకారం
సి) మమకారం డి) అంధకారం

33. నిజమే! నాకీ సంగతి తెలీదు. (సంధిని గుర్తించండి) ( )
ఎ) అకారసంధి బి) ఉకారసంధి సి) యడాగమసంధి డి) ఇకారసంధి

34. ప్రథమా విభక్తి మీది ప్రత్యయాలకు కచటతపలు పరమైతే వాటి స్థానంలో గసడదవలు ఆదేశంగా వస్తాయి. (ఇది ఏ సంధి సూత్రం) ( )
ఎ) సరళాదేశసంధి బి) ద్రుతప్రకృతిసంధి
సి) గసడదవాదేశసంధి డి) ఆమ్రేడితసంధి

35. జలధరం ఆకాశాన్ని కమ్మేసింది (విగ్రహ వాక్యం గుర్తించండి) ( )
ఎ) జలమును ధరించినది బి) జలము వలన ధరించినది
సి) జలము కొరకు ధరించినది డి) జలము నందు ధరించినది

36. నా పుస్తకాన్ని జాగ్రత్తగా చూసుకో! (సమాసాన్ని గుర్తించండి) ( )
ఎ) షష్ఠీ తత్పురుషం బి) విశేషణ పూర్వపద కర్మధారయం
సి) ద్వితీయా తత్పురుషం డి) చతుర్థీ తత్పురుషం

[Contd on 3rd page ...

www.teacherNews.in



37. చిటపటమని చినుకులు టపటపా పడుతున్నాయి. (అలంకారాన్ని గుర్తించండి) ( )

ఎ) ఛేకానుప్రాస బి) వృత్త్యనుప్రాస
సి) లాటానుప్రాస డి) ముక్తపద గ్రస్తం

38. ప్రజలు పుస్తకాలు చదివారు. (కర్మణి వాక్యాన్ని గుర్తించండి) ( )
ఎ) పుస్తకాలు ప్రజలను చదివాయి.
బి) చదవడం వల్ల ప్రజలు బాగుపడ్డారు.
సి) పుస్తకాలచేత ప్రజలు చదవబడ్డారు.
డి) ప్రజలచేత పుస్తకాలు చదవబడ్డాయి.

39. జయ ఇంటికి వెళ్ళింది. విజయ బడికి వెళ్లింది.
(పై వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి) ( )
ఎ) జయ,విజయ ఇంటికి వెళ్ళారు.
బి) జయ ఇంటికి, విజయ బడికి వెళ్ళారు.
సి) విజయ,జయ బడికి వెళ్లారు.
డి) జయ, విజయలు ఇళ్లకు వెళ్లారు.

40. బాగా చదివితే బాగుపడతాం
(గీత గీసిన పదం ఆధారంగా ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి.) ( )
ఎ) క్త్వార్థం బి) శత్రర్థకం సి) చేదర్థకం డి) నిరర్థకం

41. వనముల్- ఈ పదంలో ఉన్న గణం ఏది? ( )
ఎ) న గణం బి) స గణం సి) య గణం డి) మ గణం

**కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

42. ప్రశంసలు – విమర్శలు :
.............................................................................................
.............................................................................................

43. సమైక్యత – అనైక్యత :
.............................................................................................
.............................................................................................